క్లుప్తంగా

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

భువనగిరి: మండలంలోని రాయగిరిలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రాయగిరి గ్రామం నుంచి రాయగిరి రైల్వే స్టేషన్ సమీపంలోని కొండ పైకి స్వామి వారిని భక్త భజన మండలి ఆధ్వర్యంలో ఊరేగింపుగా తీసుకెళ్లారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ అంజనేయులు, వైస్ చైర్మన్ కిష్టయ్య, మాజీ కౌన్సిలర్ నాయిని అరుణ, మాజీ ఎంపీటీసీ హనుమంతునాయక్, మాజీ సర్పంచ్ బాలనర్సింహ్మగౌడ్,మాజీ ఉప సర్పంచ్ బాల నర్సింహ యాదవ్, ఎల్లేష్, దాసరి శ్రీనివాస్, గడ్డమీది చంద్రయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే విమర్శలు



మాట్లాడుతున్న ఏవీ కిరణ్‌కుమార్

భువనగిరి: బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే కాంగ్రెస్‌పార్టీ నాయకులు విమర్శలు చేస్తున్నారని బీఆర్‌ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డిని విమర్శించే స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదన్నారు. నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసిన ఘనత శేఖర్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్లు ఖాజాఅజీమోద్దీన్, బిక్షపతి సిద్దుల పద్మ, రమేష్, పాండు, బబ్లూ, ఇస్మాయిల్, శివ, సుభాష్, మజీద్ పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

వలిగొండ : మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని జిల్లా మహిళా సాధికారిత కేంద్రం కోఆర్డినేటర్ నిఖిత అన్నారు. మంగళవారం మండలంలోని ఏదుళ్లగూడెంలోని అంగన్‌వాడీ కేంద్రంలో జిల్లా మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో దశాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హర్ష, రేణుక, సుశీల తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

భువనగిరిటౌన్ : షాబాన్ పండుగకు పట్టణంలోని మసీదు, ముస్లిం శ్మశాన వాటికల్లో ఏర్పాట్లు చేయాలని కోరుతూ మాజీ కౌన్సిలర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు లయిక్ అహ్మద్ అధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ రామలింగంకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్సూర్, రఘుబాబు, సల్మాన్ ఖాన్, అజీమ్ ఖాన్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

భోజన ప్లేట్లు అందజేత

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కన్నెబోయిన నరేష్-తనుశ్రీలు మంగళవారం భోజన ప్లేట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపేందర్‌జీ , కన్నెబోయిన సైదులు, ఉపాధ్యాయులు గణేష్, గోపాల్‌రెడ్డి, కృష్ణ, స్వర్ణలత, సైదులు, బాలక్రిష్ణ, మత్స్యగిరి, మన్విత, అక్షిత పాల్గొన్నారు.

బెల్టు దుకాణాలపై పోలీసుల దాడులు

బొమ్మలరామారం : మండలంలోని జలాల్‌పూర్‌లోని బెల్ట్ దుకాణాలపై మంగళవారం రాత్రి పోలీసులు దాడులు నిర్వహించారు. బెల్ట్ షాపు నిర్వాకుడు గంగాల నాగయ్య ఇంట్లో దొరికిన రూ.5,600 విలువ గల మద్యాన్ని పట్టుకుని అతడిపై కేసు నమోదు చేసినట్లు స్టేషన్ హౌజ్ ఆఫీసర్ శ్రీశైలం తెలిపారు.

చౌటుప్పల్ రూరల్ : మండలంలోని అంకిరెడ్డి గూడెం గ్రామంలోని బెల్టు దుకాణాలపై మంగళవారం పోలీసులు దాడులు నిర్వహించారు. అక్రమంగా మద్యం అమ్ముతున్న బెల్ట్ దుకాణం నిర్వాహకురాలు రాపోలు పెద్దులమ్మపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై కరుణాకర్ తెలిపారు.

మీ సేవ కేంద్రాల తనిఖీ

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని మీ సేవా కేంద్రాలను జిల్లా ఈ-మేనేజర్ ఎస్.సాయికుమార్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నూతనంగా చేపట్టిన ఆహార భద్రత కార్డు, దరఖాస్తు సర్వీస్ గురించి మీ సేవ కేంద్ర నిర్వాహకులకు తగు సూచనలు చేశారు. గతంలో ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన, గ్రామ సభ ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మరల దరఖాస్తు చేయనవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అంజిరెడ్డి పాల్గొన్నారు.

రిటర్నింగ్ అధికారుల నియామకం

ఆత్మకూరు(ఎం): త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు రిటర్నింగ్ అధికారులను నియమించినట్లు ఎంపీడీఓ రాములు నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పల్లెర్ల నామినేషన్ కేంద్రానికి రిటర్నింగ్ అధికారిగా మోహన్ సాయి, కప్రాయపల్లి నామినేషన్ కేంద్రానికి రిటర్నింగ్ అధికారిగా వెంకటరమణ, పల్లెర్ల నామినేషన్ కేంద్రానికి రిటర్నింగ్ అధికారిగా డాక్టర్ వి. సంతోష్‌కుమార్ నియామకమయ్యారని తెలిపారు.

అమలుకాని ఎన్నికల కోడ్!

- యథావిధిగా దర్శనమిస్తున్న రాజకీయ నేతలు, ప్రభుత్వ పథకాల ఫ్లెక్సీలు
- కోడ్ అమల్లోకి వచ్చి 10రోజులు దాటినా తొలగించని వైనం

భువనగిరిటౌన్ : జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ సరిగా అమలు కావడంలేదు. నిబంధనల ప్రకారం ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన 24గంటల్లో సంబంధిత అధికారులు రాజకీయ పరమైన ఫ్లెక్సీలను తొలగించాలి. అదే విధంగా రాజకీయ నాయకుల విగ్రహాలకు, అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలకు ముసుగులు వేయాలి. ఉమ్మడి వరంగల్ - ఖమ్మం - నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చి 10రోజులు దాటినప్పటికీ జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు కూడళ్ల వద్ద ప్రజా ప్రతినిధులు రాజకీయ పార్టీలు, నాయకులు ఫ్లెక్సీలు యథావిధిగా దర్శనమిస్తున్నాయి. పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన ఫ్లెక్సీలను ఇప్పటికీ తొలగించలేదు. ఆస్పత్రి ఆవరణలో పలు అభివృద్ధి పనుల కోసం వేసిన శిలాఫలాకానికి ముసుగు వేయలేదు. 102వాహనంపై సీఎం రేవంత్ రెడ్డి ఫొటో అలానే ఉంచి పట్టణంలో తిప్పుతున్నారు. అయితే ఎన్నికల కోడ్‌ను అమలు చేయాల్సిన సంబంధిత అధికారులు ఇవేమీ పట్టించుకోవడం లేదని.. వీటన్నింటిని చూస్తేనే అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థమవుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. శిలాఫలాకాలకు తక్షణమే ముసుగులు వేసి పక్కాగా ఎన్నికల నియమావళిని అమలు చేయాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



సీఎం రేవంత్‌రెడ్డి ఫొటో ఉన్న 102 వాహనం



ఏరియా ఆస్పత్రి ప్రధాన గేటు వద్ద తొలగించని ఫ్లెక్సీ



ఏరియా ఆస్పత్రి ఆవరణలో ముసుగు వేయకుండా ఉన్న శిలాఫలకం

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మ దహనం

మోత్కూరు : మండలంలోని ముశిపట్ల గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రెడ్డి కులస్తులపై తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు సోలిపురం చంద్రారెడ్డి, ఎలిమినేటి నవీన్‌రెడ్డి, యానాల దామోదర్ రెడ్డి, ముప్పా రాజిరెడ్డి, కొణతం రాంరెడ్డి, పైళ్ల వెంకట్‌రెడ్డి, ఎలిమినేటి ముత్యంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, దశరథరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, యాదవరెడ్డి, సత్తిరెడ్డి, యాదమ్మ, మంగమ్మ, అరుణ, వరమ్మ, లావణ్య, అండమ్మ పాల్గొన్నారు.



తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మ దహనం చేస్తున్న రెడ్డి సంఘం నాయకులు

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి

యాదగిరిగుట్ట రూరల్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బీఆర్‌ఎస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ క్యామ మల్లేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని వంగపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వాస్తవ జనాభాకు, కాంగ్రెస్ పార్టీ చేసిన కులగణనకు పొంతన లేకుండా నిర్వహించి బీసీలను మోసం చేస్తున్నారన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, కసావు శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న క్యామ మల్లేష్, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా విడుదల



భూదాన్‌పోచంపల్లి: పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల చేస్తున్న ఎంపీడీఓ భాస్కర్

భూదాన్‌పోచంపల్లి : ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను ఎంపీడీఓ భాస్కర్ మంగళవారం విడుదల చేశారు. జాబితాను ఎంపీడీఓ కార్యాలయంలోని నోటీస్‌బోర్డులో ప్రదర్శించారు. మండలంలోని 10 ఎంపీటీసీ, ఒక జెడ్పీటీసీ స్థానాలకు గాను మొత్తం 54 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత ఎన్నికల్లో 52 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఈ సారి ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా మెహర్‌నగర్, సాయినగర్‌లో అదనంగా రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాపై ఏమైనా అభ్యంతరాలు, సూచనలు ఉంటే ఈ నెల 13లోపు తెలియజేయాలని కోరారు. మండలంలో మొత్తం 28,378 మంది ఓటర్లు ఉన్నారని ఇందులో పురుషులు 14,197 కాగా, స్త్రీలు 14181 మంది ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ అపర్ణ, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

అడ్డగూడూరు : ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీఓ శంకరయ్య విడుదల చేశారు. పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఈ నెల 13 లోపు తెలపాలన్నారు. 13న అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రేమలత, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయకు ఘన నివాళి

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతిని మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, బీజేపీ మున్సిపల్, మండల అధ్యక్షుడు కడారి కల్పన, కైరంకొండ అశోక్, నాయకులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, బత్తుల జంగయ్య, రిక్కల సుధాకర్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, ఉబ్బు భిక్షపతి, కట్ట కృష్ణ, వనం ధనుంజయ్య, ఉప్పు ఆంజనేయులు, కడవేరు పాండు, దిండు భాస్కర్, పబ్బు వంశీ, పాండు, శ్రీధర్, ధనుంజయ్య, సుదర్శన్, శ్రీశైలం, పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద మంగళవారం జన సంఘ్ వ్యవస్థాపకుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతిని బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దీన్ దయాళ్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దీన్‌దయాళ్ ఆశయసాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు చాడ మంజుల, జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, నాయకులు గౌరు శ్రీనివాస్, ఏనుగు జితేందర్‌రెడ్డి, పోచం సోమయ్య, చేకూరి మల్లేషం, కందుకూరి ప్రకాష్, జినుకల దశరథ, అన్నెపు సత్యనారాయణ, శ్రీను, రమేష్, యాదగిరి, బొడ్డుపల్లి రేణుక తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : దీన్ దయాళ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



మోత్కూరు :దీన్ దయాళ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, బండారు సత్యనారాయణ, లోడి వెంకటయ్య, రాగటి మత్స్యగిరి, బండారి సాయి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

బొమ్మలరామారం : ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని మైసిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన మండల స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి అన్నివర్గాల ప్రజలకు మేలు జరిగేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైసు రాజేష్, మండల అధ్యక్షుడు సింగిర్తి మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు నాయక్, మర్రి ఆగంరెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత నాదే

- ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంల నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. మోత్కూరు మున్సిపాలిటీని రూ.25 కోట్ల నిధులతో అభివృద్ధి చేశానని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ బీజేపీతో లోపాయికారి ఒప్పందం చేసుకుందని విమర్శించారు. ఈ సమావేశంలో ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి, బద్దం నాగార్జున్‌రెడ్డి, బయ్యని రాజు, మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్‌రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

రెండోసారి దరఖాస్తు చేసుకోవద్దు

భువనగిరిటౌన్ : రేషన్ కార్డుల కోసం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నవారు మళ్లీ మీ సేవ కేంద్రాలోదరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మీ సేవ కేంద్రాల నిర్వాహకులతో భువనగిరిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్డీఓ మాట్లాడారు. మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకునే వారి వద్ద ఎక్కువ ఫీజు తీసుకోవద్దని, అదనపు ఫీజు తీసుకుంటే నిర్వాహకుల లైసెన్స్ రద్దు చేస్తామని అన్నారు. రెండోసారి దరఖాస్తు చేసుకునే విధానాన్ని ప్రోత్సహించవద్దని సూచించారు.

ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తాం

చౌటుప్పల్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించ కపోవడాన్ని నిరసిస్తూ ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ. జహంగీర్ అన్నారు. పట్టణ కేంద్రంలోని కందాల రంగారెడ్డిస్మారక భవనంలో మంగళవారం జరిగిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బూరుగు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి గంగదేవి సైదులు, రాగీరు కిష్టయ్య, చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్, బోయ యాదయ్య, చింతల సుదర్శన్, పల్లె మధుకృష్ణ, నందీశ్వర్, కొండె శ్రీశైలం, వెంకటేశం, శ్రీను, లక్ష్మమ్మ, సోని, సుశీల పాల్గొన్నారు.

కనులపండువగా కల్యాణ మహోత్సవం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పెద్దరావులపల్లి గ్రామంలోని శ్రీ భూనీల సమేత శ్రీ రంగనాయకస్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి శ్రీ భూనీలాదేవి, శ్రీరంగనాయకస్వామి కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. ఉత్సమూర్తులకు పట్టు వస్త్రాలను ధరింపజేసి కల్యాణాన్ని జరిపించారు. అనంతరం అన్నదానం చేశారు. ఉదయం హవనం, సాయంత్రం పొన్నసేవ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మట్ట బాలమణి సుదర్శన్, మాజీ ఎంపీటీసీ చిలుక బుచ్చయ్య, జడల అంజయ్య, సుదర్శన్, కొండల్ రెడ్డి, పర్వతం అశోక్, బాలకృష్ణ పాల్గొన్నారు.



కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

రంగరాజన్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి

భువనగిరి : చిలూకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని నూతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు దేవరకొండ నర్సింహాచారి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు నాగరాజు శర్మ, ఉత్సవ సమితి అధ్యక్షుడు రత్నపురం శ్రీశైలం, నాయకులు కోల్లూరి రాజు, తాడెం రాజశేఖర్, మచ్చ నర్సింహా గౌడ్, సత్యనారాయణ, బీష్మా, మని పంతులు, లక్ష్మణ్, శివ, మురళి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై జరిగిన దాడిని బీజేపీ సీనియర్ నాయకుడు చందుపట్ల వెంకటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో ఖండించారు. రంగరాజన్ పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



నిరసన తెలుపుతున్న హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి నాయకులు

ముగిసిన వార్షికోత్సవాలు



ఆలయం చుట్టూ ట్రాక్టర్ల ప్రదర్శన నిర్వహిస్తున్న గ్రామస్తులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవాలు మంగళవారం ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా శ్రీకనక దుర్గమ్మ ఆలయం చుట్టు ట్రాక్టర్లు, బోనాల ప్రదర్శన గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ ధర్మ కర్త ఏనుగు సురేందర్‌రెడ్డి-సుగంధిని, పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే కుష్టు వ్యాధి నివారణ

భువనగిరి : అవగాహనతోనే కుష్టు వ్యాధిని నివారించొచ్చని కుష్టు వ్యాధి నిర్మూలన జిల్లా ప్రోగ్రాం అధికారి సాయిశోభ అన్నారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని శ్రీ లక్ష్మీ నర్సింహాస్వామి డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టు వ్యాధి నివారణకు అవసరమైన అన్ని రకాల మందులు ప్రభుత్వ అస్పత్రిలో అందుబాటులో ఉన్నాయన్నారు. కుష్టు వ్యాధిపై అవగాహన కలిగి ఉండడం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల ఆరోపణలు తిప్పికొట్టాలి



మాట్లాడుతున్న మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు, విమర్శలను సమర్థంగా తిప్పికొట్టాలని మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. లక్కారం గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఎన్ఎస్‌యూఐ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులతోపాటు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక, నాయకులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మొగుదాల రమేష్, బోయ దేవేందర్, కంచరకుంట్ల రాంరెడ్డి, పెద్దగోని రమేష్,భార్గవ్, శివ, నరేందర్‌రెడ్డి, అజయ్, మధు, ముజాహిద్, శ్రీధర్, గోపి, శ్రీకాంత్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

ఆలేరురూరల్ : కులగణన పేరుతో బీసీలను సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని గౌడ్‌సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా కార్యదర్శి బైరి విశ్వనాథం అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని రేల్వేగేటు వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలను రాజకీయంగా అనిచివేయాలనే కుట్ర జరుగుతుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్, రవి, రమేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత

రామన్నపేట : మండలంలోని ఉత్తటూరు గ్రామంలో గోర్ల నరేష్ జ్ఞాపకార్థం నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు మంగళవారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్‌లు జెట్టి బాలమల్లయ్య, కోళ్ల స్వామి, గోర్ల నర్సింహ, పోతుల మత్స్యగిరి, పానుగోటి కిషన్‌రావు, గడ్డమీది రాంబాబు, పట్టెడి ప్రవీన్, మంద నిఖిల్ పాల్గొన్నారు.

గవ్వల భిక్షపతి మృతి తీరనిలోటు

రాజాపేట : సీపీఐ సీనియర్ నాయకుడు గవ్వల భిక్షపతి మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. మండలంలోని నెమిల గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు గవ్వల భిక్షపతి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని పలువురు నాయకులు సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, జిల్లా నాయకులు కొల్లూరి రాజయ్య, జీడిపల్లి ఉప్పల్‌రెడ్డి, పండుగ పెద్దులు, శివలీల, భాషమైన రవి పాల్గొన్నారు.

బొందుగుల నర్సింహా రెడ్డికి నివాళి

రాజాపేట : మండలంలోని బొందుగుల గ్రామంలో మాజీ జెడ్పీ చైర్మన్ బొందుగుల నర్సింహా రెడ్డి వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామానికి ఆయన చేసిన సేవలను కొనయాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నెమిల మహేందర్ గౌడ్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోచంపల్లి అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి అభివృద్ధికి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పోచంపల్లి అభివృద్ధికి అనేక నిధులు కేటాయించారన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్‌రెడ్డి, మెరుగు శశికళ, పట్టణ ఉపాధ్యక్షుడు మునుకుంట్ల చంద్రమౌళి, ప్రధానకార్యదర్శి గునిగంటి వెంకటేష్, కార్యదర్శులు నక్కల రాజిరెడ్డి, కుక్క కుమార్, ముప్పిడి శ్రీను, కీర్తి సంజీవ, సయ్యద్ ఏజాస్, మోడెపు అశోక్, యూత్ పట్టణ ప్రధానకార్యదర్శి జయసూర్య, రుద్ర చందు, కొండమడుగు రాజు, రామసాని బాల్‌రెడ్డి, గంగదేవి మహేశ్, ఆనంద్, మహేందర్ పాల్గొన్నారు.

గురుకుల బాట పట్టిన అధికార యంత్రాంగం



గురుకుల పాఠశాలలో శ్రమదానం చేస్తున్న అధికారులు

రామన్నపేట: కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, మండలపరిషత్, వైద్య,ఆరోగ్య, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్‌శాఖల అధికారులు, ఉద్యోగులు మంగళవారం మండలంలోని జనంపల్లి గురుకుల పాఠశాల బాట పట్టారు. ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్, తహసీల్దార్ సి.లాల్‌బహదూర్‌శాస్త్రిల ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణను, తరగతిగదులు, బాత్‌రూంలు, వాటర్ ట్యాంకులను శుభ్రం చేయించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి బి. గాలయ్య పర్యవేక్షణలో ప్రహరీవెంట సోలార్‌ఫెన్సింగ్ ఏర్పాటు చేయించారు. వంట సరుకులను పరిశీలించి నాణ్యమైన సరుకులను కూరగాయలను వాడే విధంగా చర్యలు తీసుకోవాలని వార్డెన్‌కు సూచనలు చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.



విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది

వైద్య శిబిరం ఏర్పాటు

మునిపంపుల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పాఠశాలలోని 540మంది విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు అవసరమైన మందులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీఓ రవూఫ్‌అలీ, ప్రిన్సిపాల్ రాజా, మండల వైద్యాధికారి అశ్వినికుమార్, చర్మవ్యాధి నిపుణులు నాగరాజు, ప్రవీన్, వైద్యుల వెంకట్, చందస్వి, సూపర్‌వైజర్లు చంద్రకళ, వాణిశ్రీ, హెచ్ఈఓ గోపాల్, ఏపీఓ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

చెరువులు నింపాలి

ఆలేరురూరల్ : గోదావరి జలాలతో మండలంలోని అన్ని చెరువులు నింపాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చౌడబోయిన కనకయ్య, పరుశరాములు, స్వామి , నర్సింహులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

డీఈఓను కలిసిన ట్రస్మా నాయకులు

భువనగిరి : ట్రస్మా జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు మంగళవారం డీఈఓ సత్యనారాయణను కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. డీఈఓను కలిసిన వారిలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు పాలకూర్ల వెంకటేశం, ట్రస్మా జిల్లా గౌరవ అధ్యక్షుడు సోమిరెడ్డి, శ్రీరాములు, కోశాధికారి వంగారి పాండు, చిన్నప్ప, సలహాదారుడు రంగారావు, వెంకటేష్ పాల్గొన్నారు.